# రేపు ఓటరు అవగాహనకు సినీ నటుడు బెల్లం కొండ సాయి శ్రీనివాస్ రాక

**జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

**వికారాబాద్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా స్వీప్ ఐకాన్, సినీ నటుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మంగళవారం వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించు ఓటరు అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని వికారాబాద్ జిల్లాలోని కళాశాలల విద్యార్థులకు ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగం, ఓటును నిజాయితీగా, నిర్భయంగా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మంచి నాయకుడిని ఎన్నుకునే అంశాలపై ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పెద్ద ఎత్తున యువతి యువకులు పాల్గొనాలని కలెక్టర్ కోరారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# స్వచ్ఛత అందిరి బాధ్యత మున్సిపల్ చైర్‌పర్సన్

**మేడ్చల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** సమాజ హితం కోరి పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరు స్వచ్ఛత పాటించాలని గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0లో భాగంగా ఆదివారం గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని చర్మాస్ సర్కిల్ వద్ద స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది స్వచ్ఛత టీ షర్ట్‌లు, టోపీలు దరించి చెత్తను, ఇతర వస్తువులను తొలగించి శుభ్రం చేశారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ పరిసరాలు బాగుంటే సమాజంలోని ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, అందుకు పరిశుభ్రత పాటించడం అందరి బాధ్యత అన్నారు. చెత్తను ఇంటి బయట వేయకుండా చెత్త డబ్బాల్లోనె వేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాములు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

## తెలంగాణ పథకాలు దేశం అనుసరిస్తుంది
### మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి

**వికారాబాద్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ, అబివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గనులు భూగర్భవనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ ప్రాంతం భారత యూనియన్‌లో విలీనమై 76 సంవత్సరాలు పూర్తి అయినందున రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందించడంలో భాగంగా రైతు బంధు, రైతు బీమా, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, గొర్రెల పంపిణీ, ఉచితంగా చేపల పంపిణీ, ఆసరా ఫించన్లు ,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,కంటి వెలుగు, దళిత బంధు, విద్యార్థులకు సన్నబియ్యంతో కూడిన భోజనం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రైతు బంధు ద్వారా ఎకరానికి రూ.10 వేల చొప్పున రెండు లక్షల 46 వేల 285 మంది రైతులకు ఇప్పటివరకు 2 వేల 882 కోట్ల 62 లక్షల రూపాయలను నేరుగా బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. రైతు బీమా పథకం కింద మృతుని కుటుంబానికి ఆసరగా 5 లక్షల రూపాయల చొప్పున జిల్లాలో 4,640 మంది రైతులకు రూ.232 కోట్లు బీమా పరిహారాన్ని అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రైతు రుణమాఫీ పథకం ద్వారా 6493 మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని మంత్రి అన్నారు. మిషన్ కాకతీయ లో భాగంగా జిల్లాలోని 701 చెరువులకు గాను 662 చెరువులను 153 కోట్ల 95 లక్షల వ్యయంతో పూడిక తీత పనులు చేసినట్లు తెలిపారు. దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు దళిత బంధు పథకం ద్వారా కుటుంబానికి 10 లక్షలు అందించడంతోపాటు లబ్ధిదారులకు అనుకోని సంఘటన జరిగినప్పుడు అండగా నిలిచేందుకు రక్షణ నిధిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా 30 వేల 278 మంది లబ్ధిదారులకు 351 కోట్ల 22 లక్షలు, షాదీ ముబారక్ ద్వారా 6,676 మంది లబ్ధిదారులకు 77 కోట్ల 45 లక్షల ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2022-23 సంవత్సరంలో 58 కోట్ల 31 లక్షల వ్యయంతో 710 సీసీ రోడ్లను పూర్తి చేసుకోవడం జరిగిందని, 53 కోట్ల 80 లక్షల వ్యయంతో చేపట్టే 269 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం త్వరలో పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా వికారాబాద్ బాలికల జెడ్పి, సంగం లక్ష్మీ బాయి బాలికల, బండివెంకచెర్ల గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థినీలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం అతిథులు సాంస్కృతిక కార్యక్ర మాల పాల్గొన్న విద్యార్థులకు జ్ఞాపకలను అందజేశారు. అనంతరం బ్యాంకు లింకేజీ ద్వారా జిల్లా సమాఖ్య సభ్యులకు 247 స్వయం సహాయక సంఘాలకు రూ.10.50 కోట్ల చెక్కులను, శ్రీనిధి ద్వారా జిల్లా సమాఖ్య సభ్యులకు 62 స్వయం సహాయక సంఘాలకు రూ.2.30 కోట్ల చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. దివ్యాంగులకు సహాయ పరికరాలు పంపిణీ చేశారు.జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ మెతుకు ఆనంద్, కొప్పుల మహేష్‌రెడ్డి, బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్‌పటేల్, మున్సి పల్ చైర్‌పర్సన్ మంజుల, జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్‌శర్మ, లింగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



విశ్వకర్మ జయంతి సందర్భంగా జ్యోతిప్రజ్వలన చేసి చిత్రపటానికి పూలమాలలు వేసిన మంత్రి మల్లారెడ్డి, కలెక్టర్ అమోయ్‌కుమార్

# జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా విశ్వకర్మ జయంతి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి కార్యక్రమాన్ని ఘనంగ నిర్వహించారు. ఆదివారం ఉదయం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి పూలమాలలు వేసి జ్యోతిప్రజల్వన చేశారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. బిసి సంక్షేమ శాఖ ద్వారా చేతికుల వృత్తుల వారికి తెలంగాణ ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, బిసి సంక్షేమ జిల్లా అధికారి కేశురామ్, కలెక్టరేట్ ఎఒ రాంమోహన్‌రావు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు.

**ఆమనగల్లులో..**



విశ్వకర్మ జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

**ఆమనగల్లు, సెప్టెంబర్17, ప్రభాతవార్త:** దైవిక వాస్తు శిల్పి, హిందూ దేవుడు విశ్వ కర్మ జయంతి వేడుకలను స్వర్ణకారుల సంఘం ఆద్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పట్టణ సమీపంలోని బ్రహ్మగిరి కొండ మీద విశ్వకర్మ జయంతి వేడుకలు ఏర్పాటు చేసుకుని పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది లాగే ఈఏడాది కూడా వేడుకలకు భారీగా ఏర్పాట్లు చేశారు. స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు పోలోజు బ్రహ్మాచారి, రాష్ట్ర సంఘం ప్రచార కార్యదర్శి కాసోజు రాము( గోల్డు రాము) పర్యవేక్షణలో ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. యజ్ఞము, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు తల్లోజు ఆచారి, ఫుడ్ కమీషన్ రాష్ట్ర చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ అనురాధపత్యానాయక్, మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్యలతోపాటు నాయకులు వస్పుల జంగయ్య, గుర్రం కేశవులు జయంతి వేడుకలకు హాజరై విశ్వకర్మకు పూజలు చేశారు. ముఖ్య అతిథులకు నిర్వహకులు శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం అన్నదాన చేశారు. కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం ప్రతినిధులు రామాచారి, రామకృష్ణాచారి, వివేకానందచారి, శంకరాచారి, జగదీశ్వరాచారి, ఆచారి, చంద్రమౌళి, వెంకటచారి, సుదర్శనచారి, జగధీశ్వరాచారి, జగన్, వెంకటేశ్, ఆవంచ యాదగిరి, శేఖర్, సంతోష్, వీరాచారి, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశానికి దిక్సూచి బిఆర్ అంబేద్కర్

**-ముడిమ్యాల పిఎసిఎస్ సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి**



పిఎసిఎస్ సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజు

**చేవెళ్ళ, సెప్టెంబరు 17, ప్రభాతవార్త** భారత దేశానికి దిక్సూచి డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌అని ముడిమ్యాల పిఎసిఎస్ సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల ముడిమ్యాల గ్రామంలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజు అద్యర్యంలో జరుగే తెలంగాణ రాష్ట్ర సమాలోచన సదస్సును విజయవంతం చేయాలని అయనను కసిలి అహ్వానించారు. ఈ సందర్భంగా ముడిమ్యాల పిఎసిఎస్ సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వ్యక్తి కాదని శక్తి అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దళితులకు మాత్రమే కాదని, అయన అందరివాడన్నారు. సామాజిక కార్యక్రమాలు చేయడంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజు, చేవెళ్ల మండల నాయకులు యంజాల వినోద్, అంబేద్కర్ నాయకులు రామగళ్ల రవీందర్, గోనే జంగారెడ్డి, యాంజాల రామచంద్రయ్య, మంగలి అశోక్, పిచ్చ కుంట్ల మల్లేష్, కమ్మరి అంతమ్మ, యాదమ్మ, బీరప్ప, అబ్దుల్ అనిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో తెలంగాణ విమోచన దినోత్సవం

**మేడ్చల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో బిజెపి నాయకులు ఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం పైన, లక్ష్మీనగర్ కమాన్ వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా బిజెపి మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు రజాకార్ల పాలన నుండి విమోచనం లభించిందని అన్నాడు. తెలంగాణ పోరాడిని ఎంతో మంది త్యాగమూర్తులను స్మరించుకుంటూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికా రికంగా నిర్వర్తిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని ఆరోపిం చాడు. ఈ మున్సిపల్ కౌన్సిలర్ సరస్వతి, నాయకులు శ్రీనివాస్, రవీందర్ గౌడ్, కిషన్, మహేష్, అశోక్, శ్రీధర్, విక్రం, సుంకు, నవీన్, వెంకట్, అభిలాష్, శ్రీకాంత్, నవనీత తదితరులు పాల్గొన్నారు.

**డబిల్‌పూర్‌లో....** నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతతోత్సవాల సందర్భంగా మేడ్చల్ మం డలంలోని డబిల్‌పూర్ గ్రామంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ విముక్తి కోసం ప్రాణాలను కూడ లెక్కచేయకుండా పోరాడిన అమరవీరులను స్మరించుకున్నారు. విశ్రాంత ఉపాద్యాయుడు మల్లారెడ్డి, ఉపాధ్యాయుడు వెంకటేశ్, ఉత్సవ కమిటి సభ్యులు నక్క రాజేష్, పూర్ణచంద్, వంశీగౌడ్, సాయినాథ్ యాదవ్, నరేష్, మహేష్, ప్రవీణ్, అంజనేయులు, హరిప్రసాద్, రఘుపతి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**గిర్మాపూర్‌లో..** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని గిర్మాపూర్‌లో శివాజీ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదే విదంగా పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.స్వయం సేవకులు వెంకటేష్, జనార్ధన్‌రెడ్డి, విష్ణుగౌడ్, బాల్‌రెడ్డి, సత్యనా రాయణ, అంజిరెడ్డి, రాజిరెడ్డి, హనుమంత్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బాబుల్‌రెడ్డి, రాజు, రాఘవరెడ్డి పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మేడ్చల్ బిఆర్ఎస్ నేతలు

# సీఎం కేసీఆర్‌ను కలిసి మేడ్చల్ బిఆర్ఎస్ నేతలు

**మేడ్చల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మేడ్చల్ బిఆర్ఎస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగాశనివారం కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డితో కలిసి మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ సత్యనారాయణ తదితరులు తరలివెళ్లి అక్కడ సీఎంను కలిశారు.

# మూడుచింతలపల్లిలో విశ్వకర్మ జయంతి

**శామీర్‌పేట, సెప్టెంబరు 17, ప్రభాతవార్త**

మూడుచింతపల్లి మండల కేంద్రంలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగ యజ్ఞ మహోత్సవం, ప్రత్యేక పూజలు జరిగాయి. ఆదివారం మూడుచింతలపల్లిలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద విశ్వకర్మ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వకర్మ పూజ, యజ్ఞ మహోత్సవంతో పాటు విశ్వకర్మ ధ్వజం ఆవిష్కరణ,వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమ్మ వార్లకు అభిషేకాలు, ఆలయ ఆవరణలో ఉన్న అభయ ఆంజనేయస్వామికి చందనలేపనం పూజలు,అర్చనలు జరిగాయి. భక్తులు విచ్చేసి శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఆ తరువాత తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమం జరిగింది. అన్నదాన కార్యక్రమాన్ని బంగారు వెంకటేశచారి, బంగారు శ్రీనివాస్‌చారి కుటుంబ సభ్యులు నిర్వ హించారు. లోక కల్యాణం కోసం విశ్వ సృష్టికర్త విశ్వకర్మ భగవానుని యజ్ఞం నిర్వహించారు. మండల విశ్వకర్మ అధ్యక్షులు వర్నోజి బాలకృష్ణచారి, మండల వైస్ఎంపిపి మంద శ్రీనివాస్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు వంగ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బి.నర్సింలు యాదవ్, నాయకులు శశిధర్‌రెడ్డి, నవీన్‌చారి, క్యాతం రవి, చిన్నా, పి.బాల్‌రాజ్, పలువురు విశ్వకర్మ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా పూజలు చేస్తున్న దృశ్యం

# తెలంగాణ కలను సాకారం చేసుకుందాం

## రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి
## ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న కలెక్టర్ అమోయ్‌కుమార్, డిసిపి శబరీష్, అదనపు కలెక్టర్ విజయేందర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో చరిత్రలోనే కీలకమైన రోజు సెప్టెంబరు 17 అని, సాధించుకున్న తెలంగాణ కలను సాకారం చేసుకుందామని, జిల్లాను అన్ని రంగాలల్లో అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను అమలు చేయటానికి కృషి జరుగుతుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగ రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి పాల్గొని ఈ వేడుకలను పురస్కరించకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థ ఆవిర్భావానికి నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాట యోధులకు, స్వాతంత్ర సమర యోధులకు జోహార్లను అర్పించారు. తెలంగాణ ప్రాంతం భారత్ యూనియన్‌లో విలీనమై 75సంవత్సరాలు పూర్తి జరిగి 76వ సంవత్సరంలోకి అడుగుగిడుతున్న సందర్భంగ మంత్రి అందరికి తెలంగాణ జాతీయ సమైక్య దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. రాచరిక వ్యవస్థను ఎంతో మంది వ్యతిరేకించి ప్రజా పోరాటాలను నిర్వహించి తెలంగాణలో స్వాతంత్రోద్యమాన్ని ప్రభావితం చేశారని అన్నారు. 1969లో తెలంగాణ తొలిదశ ఉద్యమం ఆరంభమైందన్నారు. సుమారు 350మంది వరకు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఆ తరువాత మలిదశ ఉద్యమాన్ని సిఎం కెసిఆర్ 2001లో ప్రారంభించి సుమారు 14సంవత్సరాల పాటు తెలంగాణ ఉద్యమాన్ని గాంధేయ మార్గంలో నడిపిస్తూ ప్రజలందరిని ఒకేతాటిపైకి తీసుకవచ్చిన ఫలితంగ 2జూన్2014న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మంత్రి మల్లారెడ్డి వివరించారు. రాష్ట్ర ఆవిర్భవించిన అనతికాలంలోనే ఎంతో ప్రగతిని తెలంగాణ రాష్ట్రం సాధించిందన్నారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో గత దశాబ్ద కాలంలో వ్యవసాయ రంగం దేశంలోనే అగ్రగామిగ నిలిచిందన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ ఆర్థికంగ వివిధ రకాలుగ రైతులను ఆదుకుంటుందన్నారు. రైతుబంధు, రైతుభీమా, ఆసరా ఫింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, గృహలక్ష్మి, దళితబందు, బిసి బంధు, మైనార్టాలకు మైనార్టీ కార్పోరేషన్ ద్వార ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. వైద్య,ఆరోగ్యశాఖ ద్వారా 101బస్తీదావాఖానాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. 100శాతం సబ్సిడీ కింద చేపపిల్లల విత్తనంగ పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటానికి గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. పరిశ్రమలకు సింగిల్‌విండో పద్దతి ద్వారా పరిశ్రమలకు అనుమతి ఇవ్వటం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి త్రాగు,సాగు నీటిని అందించటానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందజేస్తుందని, జిల్లాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధిలో సాధించటానికి కృషి జరుగుతుందని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, మేడ్చల్ డిసిపి శబరీష్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్, డిఆర్ఓ హరిప్రియ, పలువురు జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఆర్.మధుకర్‌రెడ్డి, నందారెడ్డి, ధర్గదయాకర్‌రెడ్డి, కె.రాజేశ్వర్ రావు, పి.వీరారెడ్డి, కొండల్‌రెడ్డి, వి.సుదర్శన్, జి.మల్లేశ్‌గౌడ్, ఎన్.శ్రీ నివాస్‌రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు తగిన బుద్ధి చేబుతాం

## టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, సెప్టెంబర్ 17, (ప్రభాతవార్త) :** ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పూర్తి విశ్వాసం కోల్పోయాయని, వచ్చే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే విజయబేరి సభకు ఏఐసీసీ అధినాయకురాలు సోనియా గాంధీ, బావి ప్రధాని రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తదితర అతిరథ మహారథులు తరలి వస్తుండటంతో షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ తన సైన్యంతో సుమారు 1000 వాహనాల్లో సభకు తరలి వెళ్లారు. పట్టణంలోని పరిగి రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాయలం నుంచి పట్టణ ముఖ్యకూడలీ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అభిమానులు, కార్యకర్తలు నాయకులతో కలిసి తుక్కుగూడ సభకు తరలి వెళ్లారు. వీర్లపల్లి శంకర్ వెంట నియోజకవర్గ పరిశీలకులు, తమిళనాడు పీసీసీ అధ్యక్షుడు కుమార స్వామి మంగళం తదితరులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటే అని, రహస్య ఒప్పందాలతోనే ముందుకు వెళుతున్నాయని ఆయన ఆరోపించారు. గత రెండు పర్యాయాలుగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రజలను నిలువునా మోసం చేశాయని పోసపూరిత పథకాలతో మభ్యపెడుతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది తమ ప్రాణాలను సహితం లెక్క చేయకుండా పోరాటాలు చేశారని, ఆ పోరాటలు, త్యాగాలు చూసి చెలించిపోయిన కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియాగాంధీ తెలంగాణ ప్రజల ఆకాంక్ష నేరవేర్చుతు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. సోనియా గాంధీ తెలంగాణ ప్రజల బాగు కోసం రాష్ట్రాన్ని ఇస్తే గత రెండు పర్యాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక నియంతాల పాలిస్తూ మదమెక్కి పరిపాలన కొనసాగిస్తున్నారని ఆయన ఆవేశం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఏ ఒక్క వర్గం సంతృప్తిగా లేదని, అన్ని వర్గాలను మోసం చేశారని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాల్సిన సమయం అసన్నమైందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలను కోరారు. తుక్కుగూడ సభతో కాంగ్రెస్ పార్టీ భారీ ప్రణాళికతో ఎన్నికల్లోకి దిగబోతుందని ఆయన అన్నారు. సభకు తరలి వెళ్లిన వారిలో టీపీసీసీ సభ్యులు బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, కొందుర్గు, చౌదరిగూడ, ఫరూఖ్‌నగర్, కేశంపేట, నందిగామ, కొత్తూరు మండల అధ్యక్షులు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు ఉన్నారు.



భారీ ర్యాలీగా తరలి వెలుతున్న వీర్లపల్లి సైన్యం


పర్యావరణ పరిరక్షణ కోసం కొలువుదీరిన మట్టి వినాయకులు

## మట్టి గణపతినే పూజించాలి

**పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి**
**వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన సర్కిల్ ఇన్స్పెక్టర్**

**నందిగామ, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అందరూ మట్టితో తయారు చేసిన గణపతినే పూజించాలని నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం యువత శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. మట్టి విగ్రహాలతో కాకుండా రసాయనాలతో చేసిన విగ్రహాలను వాడడం వల్ల వాతావరణ పరిస్థితులు కలుషితం అవుతున్నాయని అన్నారు. రసానాలతో కూడిన వివిధ రంగులతో తయారు చేసిన గణపతి ప్రతిమలను చెరువుల్లో, కుంటల్లో నిమజ్జనం చేయడంతో జలం కలుషితమై చర్మవాధ్యులు రావడంతో పాటు పశు పక్షాదులకు జంతు జీవజాలానికి నష్టం కల్గించిన వారమవుతామన్నారు. గణేష్ పర్వదినాలను ప్రతి ఒక్కరూ ఉల్లాసంగా.. ఉత్సాహంగా ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని, పండుగ నేపథ్యంలో నందిగామ ప్రజలందరికీ సురేష్ వినాయక చవితి పర్వ దిన శుభాకాంక్షలు తెలిపారు.

## సిడి తండా హత్య కేసులో నిందితుల అరెస్ట్

**వివరాలు వెల్లడించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్**


హత్యకేసు వివరాలు వెల్లడిస్తున్న ఇన్స్పెక్టర్ సురేష్

**నందిగామ, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** నందిగామ మండలం చాకలిధనిగుట్ట తండాలో వివాహేతర సంబంధం హత్యకు దారితీసిన ఘటనలో ఇరువురి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ తెలిపారు. అత్యంత సంచలనాత్మకంగా మారిన ఈ కేసు విషయంపై పలు విషయాలు వెలుగు చూశాయి. బీహార్ రాష్ట్రం బాక్సర్ మండలం బాష గ్రామానికి చెందిన అక్షయ్‌బిన్(31) అతని భార్య గుడియాదేవి (28) ఉపాధి కోసం నందిగామ మండలానికి వచ్చి చాకలి ధని గుట్టతండాలో బిఆర్ఎస్ నాయకుడు పాత్లావత్ చందర్‌నాయక్ ఇంట్లో అద్దెకు ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో అదే రాష్ట్రానికి చెందిన తరుణ్‌చౌదరి (45) గుడియాదేవితో అక్రమ సంబంధం ఏర్పడంతో తరుచూ ఇంటికి వస్తూ పోతూ మద్య సేవిస్తూ ఉండేవారన్నారు. మద్యమత్తులో గొడవ పడిన తరుణ్ చౌదరిని అత్యంత దారుణంగా హతమార్చినట్లు నేరస్తులు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ సంఘటన విషయమై నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ తెలిపారు.

### పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో విజయ భేరికి తరలిన నేతలు


కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీకి తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**నందిగామ, సెప్టెంబరు 17, ప్రభాతవార్త**
మహేశ్వరం మండలం తుక్కుగూడ రాజీవ్ ప్రాంగణలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విజయోత్సవ భేరికి జిల్లా నలుమూలలనుంచి భారీ సంఖ్యలో జనసమీకరణ చేసినట్లు నందిగామ మండల మేకగూడ గ్రామ సర్పంచ్ పాండురంగారెడ్డి తెలిపారు. ఎన్నోఏళ్లుగా తెలంగాణ ప్రజల ఆశయాలను, ఆకాంక్షలను నేరవేర్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీకి ఆయన పాదాభినందనం చేశారు. ఈ సందర్బంగా భారీ సంఖ్యలో కార్యకర్తలను, అభిమానులను తుక్కుగూడకు తరలించారు.

### ముగింపు సభకు భారీగా తరలిన కమ్యూనిస్టులు



**మొయినాబాద్ 17, ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగా సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు భారి భహిరంగ సభ హైద్రాబాద్ ఎగ్జిబీషన్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నారు, మొయినాబాద్ మండల సిపిఐ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొయినాబాద్ మండలం నుండి కామ్రేడ్‌లు పెద్ద ఎత్తున తరలి వెల్లారు, ఈ సందర్బంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నాడు తెలంగాన సాయుధ రైతాంగా పోరాటం దేశంలోనే జరగలేదన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుష పాలనకు వెతిరేకంగా నేడు రైతులు, కార్మీకులు, కర్షకులు, కూలీలు, రైతులు పెద్ద ఎత్తున తరలివెల్తున్నామని, తెలిపారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మోడలు వంచి పేదలకు సంక్షేమ పథకాలు అందించే వరకు సిపిఐ పార్టీ పోరాటం చేస్తుందన్నారు, ఈ కార్యాక్రమంలో మండల కార్యాదర్శి కె.శ్రీనివాస్, సహాయ కార్యాదర్శి ఎండి.జాంగిర్ సత్తయ్య గౌడ్, పి. కిషన్ రావు, ఎం.డి జలీల్, బి. జంగయ్య, ఎం. శివకుమార్, ఎం. శివయ్య, ఎం. రాములు, జంగయ్య తధితరులు పాల్గోన్నారు,

## ధ్యాన మందిరం ప్రారంభం

**శామీర్‌పేట, సెప్టెంబరు 17, ప్రభాతవార్త**
దేవరయాంజాల్‌లో శ్రీరామంజనేయ పిరమిడ్ ధ్యాన మందిరంను పిరమిడ్ డి.మాధవి ప్రారంభించారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో శాఖాహార ర్యాలీ నిర్వాహించి కేంద్రాన్ని ప్రారంభించారు. ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస అని జీవా సమస్తా సుఖినోభవంతు శాఖాహార-అహింస సద్భావన యాత్ర ర్యాలీని నిర్వహించారు. పిరమిడ్ నిర్మాణ వ్యవస్థాపకులు ఎస్.రామావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అందరు ధ్యానం చేయాలి ఆరోగ్యంగ ఉండాలి అనే నినాధంతో ధ్యానం చేయాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొన్నారు. ధ్యానంను ప్రతి రోజు రెండు సార్లు చేస్తే ఆరోగ్యంగ, ఉల్లాసంగ, ఉత్సాహంగ ఉంటారని అన్నారు. ఆరోగ్యం, ఆనందం, మనశాంతి, ఆత్మ జ్ఞానం కొరకు ధ్యానం చేయాలన్నారు. ఇంటింటా ధ్యానం ఇంటింటా ఆరోగ్యం అనే నినాదంతో ముందుకు సాగుదాం అంటూ ప్రజలను చైతన్యం చేశారు. దేవరయాంజాల్ మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్‌ముదిరాజ్, మాజీ ఎంపిటిసి బి.జైపాల్‌రెడ్డి, నాయకులు బిఎస్.రాంమోహన్, పి.లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పెద్దలను అడ్డుకోవడమే బీజేపీ సిద్ధాంతమా?

## బీఆర్ఎస్ నేతల సూటి ప్రశ్న

**ఆమనగల్లు, సెప్టెంబర్17, ప్రభాతవార్త:** అభివృద్ధికి అడుగడుగున అవరోధాలు సృష్టిస్తున్న బీజేపీ తీరు దశాబ్దాల తరబడిన నేటికి మారకపోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు విమర్శించారు. చిత్తశుద్ధితో ఆమనగల్లు అభివృద్ధికి కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ విశేషంగా కృషి చేస్తుంటే బీజేపీ రాజకీయ దురుద్దేశంతో అడ్డుపడడం సమంజసంకాదన్నారు. బీజేపీ తీరు ప్రజలకు శాపంగా మారిందని వారు ఘాటుగా ఆరోపించారు. శనివారం ఆమనగల్లు పట్టణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కాన్వాయ్‌కు అడ్డుకునేందుకు వెళ్ళిన బీజైవైఎం నాయకుల తీరును వారు తీవ్రంగా ఖండిస్తూ ఆదివారం ఆమనగల్లు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ కన్వినర్ పత్యానాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, పత్యానాయక్‌లు బీజేపీ తీరును ఘాటుగా విమర్శించారు. అభివృద్ధి కార్యక్రమాల కోసం ఆమనగల్లుకు విచ్చేసే ప్రభుత్వ పెద్దలను బీజేపీ ఉద్దేశపూర్వకంగా ఆటంకాలు సృష్టించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వాహనాలతోపాటు ఇంతకు ముందు మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, నిరంజన్‌రెడ్డి కార్యక్రమాలను సైతం బీజేపీ దురుద్దేశంతో ఆటంకం సృష్టించేందుకు పూనుకుందన్నారు. సమస్యలు లేవనెత్తి వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యతను స్వీకరించాలని వారు హితవు పలికారు. బీజేపీ ఆగడాలను ధీటుగా ఎదుర్కుంటూ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆమనగల్లు అభివృద్ధికి పాటు పడుతున్నాడన్నారు. ఎన్నో ఏళ్ళుగా ఆగిపోయిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఎమ్మెల్యే అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుంటే చూసి జీర్ణించుకోలేని బీజేపీ పార్టీ ఆటంకాలు కల్గించేందుకు కుట్రలు చేస్తుందన్నారు. బీజేపీ తీరును ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారని ఎప్పటికప్పుడూ వారే తగిన గుణపాఠం చెబుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలను అడ్డుకుంటే అభివృద్ధి సాధించడం ఎలా అని వారు ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో సయ్యద్ ఖలీల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేశ్‌నాయక్, నర్సింహ్మగౌడ్, లాయక్‌అలీ, కాసుల కృష్ణయ్య, పూసలి భాస్కర్, ఎంపిటీసీలు సరితపంతునాయక్, దోనాదుల కుమార్, జంతుక అల్లాజీ, సతీష్, రమేశ్, ఆనంద్, కిషోర్, భాస్కర్, శివ, శేఖర్, చంటి, అమీర్‌పాష, శివ, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, పత్యానాయక్ తదితరులు


పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

### విజయభేరి సభకు భారీగా తరలివెళ్ళిన కాంగ్రెస్ శ్రేణులు

**ఆమనగల్లు, సెప్టెంబర్17, ప్రభాతవార్త:** తుక్కుగూడ వద్ద రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధి పాల్గొనే విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ఆమనగల్లు మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివెళ్ళారు. సభకు వెళుతున్న వాహనాలతో రోడ్లన్ని క్రిక్కరిసిపోయాయి. జనాలతో నిండిపోయిన వాహనాలు తుక్కుగూడకు వెళుతూ కనిపించాయి. ఆమనగల్లు పట్టణంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జనాలతో నిండిన వందల సంఖ్యల వాహనాలు బహిరంగసభకు వెళ్ళాయి. ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం వద్ద జనాలకు వసతులు కల్పించారు. జనాలతో నిండిన వాహనాలకు సుంకిరెడ్డి జెండా ఊపి ప్రయాణాలను ప్రారంభించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి నేరుగా తుక్కుగూడకు బయలుదేరాయి. అంతకు ముందు మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి నేతృత్వంలో సైతం జనం తుక్కుగూడ బహిరంగ సభకు ఏర్పాట్లు చేయగా ప్రజలు భారీగా వచ్చారు. మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, ఐక్యత ఫౌండేషన్ మేనేజర్ చంద్రశేఖర్, వస్పుల మానయ్య, మండ్లి రాములు, అండేకర్ రాజశేఖర్, అలీమ్, వస్పుల శ్రీశైలం, అలీమ్, శ్రీకాంత్, ఫరీద్, ఖాదర్, ఎంగలి ప్రసాద్, నజీర్, కొప్పు రాఘవేందర్, పులికంటి మైసయ్య, డి. మహేశ్, వంశీ ఆధ్వర్యంలో కృష్ణానాయక్, జగన్ తదితరులు ఉన్నారు.

### విజయవంతమైన వీరతెలంగాణ వార్షికోత్సవం



ముగింపు వార్షికోత్సవంలో ప్రసంగిస్తున్న జాన్ వెస్లీ

**ఆమనగల్లు, సెప్టెంబర్17, ప్రభాతవార్త:** కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణంలో ఆదివారం నిర్వహించిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలు విజయవంతంగా జరిగాయి. జిల్లా నాయకుడు కానుగుల వెంకటయ్య ఆధ్వర్యంలో జరిగిన వార్షికోత్సవాల ముగింపు వేడుకలకు కేవీపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ ముఖ్య అతిథిగా హాజరైనారు. మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన వార్షికోత్సవాల ముగింపు సమావేశంలో జాన్ వెస్లీ మాట్లాడి నాటి తెలంగాణ కొరకు పోరాడిన దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ పోరాట పటిమలను ఆయన కొనియాడారు. భుక్తి కోసం వెట్టి చాకిరి ముక్తి కోసం అనే నినాదంతో నాడు వారు చూపిన పోరాట మార్గాన్ని అనుసరణీయమన్నారు. 3వేల గ్రామాలలో 10లక్షల ఎకరాలను పేదలకు పంచిపెట్టిన ఘనత కమ్యూనిస్టులదని వారు అన్నారు. పెత్తందారులు, భూస్వాముల ఆగడాలను అరికట్టి బానిస బతుకుల నుండి పేదల జీవితాలకు విముక్తి కల్పించేందుకు కమ్యూనిస్టు పార్టీలు ఎంతగానో కృషి చేశాయని పలువురులు కొనియాడారు. సమ్మెబాటలో ఉన్న అంగన్‌వాడీ టీచర్లతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాసంఘాల నేతలు కందుకూరి జగన్, ఆంజనేయులు, గుమ్మడి కురుమయ్య, దుబ్బ చెన్నయ్య, పిప్పళ్ళ శివశంకర్, జె. పెంటయ్య, లాలునాయక్, చెన్నయ్య, కే. శివ, అరుణ్‌కిరణ్, గజ్జె బాలస్వామి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకోవాలి

**జడ్పీటిసి దశరథ్‌నాయక్, సింగిల్‌విండో ఛైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా**


మట్టి గణనాథులను పంపిణీ చేస్తున్న దశరథ్‌నాయక్, గంప వెంకటేష్‌గుప్తా

**కడ్తాల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** వినాయక చవితి పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జడ్పీటిసి దశరథ్‌నాయక్, సింగిల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా పేర్కొన్నారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలో పాలశీతలీకరణ కేంద్రం వద్ద గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్టు ద్వారా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్, ఆమన్‌గల్, కడ్తాల్ మండలాల పిఎసిఎస్ ఛైర్మన్ గంప వెంకటేష్‌గుప్త ఆధ్వర్యంలో 1000, మట్టి గణనాథులను జడ్పీటిసి దశరథ్‌నాయక్, మండల ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. దశరథ్‌నాయక్ మాట్లాడుతూ పది సంవత్సరాల నుండి పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణనాథులను పంపిణీ చేస్తున్న గంప వెంకటేష్‌గుప్తను జడ్పీటిసి దశరథ్‌నాయక్, మండల ప్రజా ప్రతినిధులు అభినందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జోగు వీరయ్య, ఉపసర్పంచ్ రామకృష్ణ, మార్కెట్ కమిటి డైరెక్టర్ లాయక్ అలీ, జంగయ్య యాదవ్, నరసింహ, మండల ఆర్యవైశ్యుల సంఘం నాయకులు రమగుప్తా, వీరేంద్రగుప్తా, చంద్రయ్య గుప్తా, పంతులు, శ్రీధర్ శ్రీమన్నారాయణమూర్తి, రామచంద్రి మాదారం గణేష్‌గౌడ్, నరసింహసాయి, గణేష్, వాసుదేవ్ గుప్తా, శ్రీకాంత్ పాల్గొన్నారు.

### పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**మేడ్చల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** పట్టణ ప్రజలు స్వచ్ఛతను పాటించి పరిసరాలు పరిశుభ్రతకు సహకరించాలని మేడ్చల్ మున్సిపల్ ఛైర్మన్ దీపిక నర్సింహరెడ్డి కోరారు. ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0లో భాగంగా మేడ్చల్ మున్సిపాలిటిలోని 10వ వార్డు పరిధిలో గల జైన్ మందిర్ వద్ద స్వచ్ఛత కార్యక్రమాన్ని ఆదివారం నిర్వయించారు. ఈ సందర్భంగా ప్రజలతో స్వచ్ఛ భారత్ ఆరోగ్య భారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావు, కౌన్సిలర్ శివకుమార్, మాజీ ఉప సర్పంచ్ నర్సింహరెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


విజయభేరికి బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు

## కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

**పెద్దేముల్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** మహేశ్వరం మండలం తుక్కుగూడలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభకు పెద్దేముల్ మండలం నుంచి భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి ధారాసింగ్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్ గుప్తా, మండల కోఆప్షన్ సభ్యులు నసీర్, యువనాయకులు సి.శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియాగాంధి రాష్ట్రాన్ని ప్రజలకు కానుకగా అందజేస్తే కేసిఆర్ అధికారంలోకి వచ్చి అరాచక పాలనను సాగిస్తున్నారని ఆరోపించారు. రెండు సార్లు పరిపాలించిన కేసీఆర్ పాలనలో ఏ వర్గాలు సంతృప్తిగా లేవని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి,బీసి, మైనార్టీలు అడుగడుగున అన్యాయానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్‌కు ఓటేస్తే బిజెపికి వేసినట్లేనని అన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు విసిగిపోయారని, రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించి రాష్ట్రంలో అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేస్తే అంతిమ విజయం తమదేనని అన్నారు. విజయభేరికి బయలుదేరిన వారిలో మైపూస్, డి.రాజు, మంతటి బుగ్గయ్య, పెంటప్ప, సుధాకర్‌రెడ్డి, రాము నాయక్, వెంకట్,ఏక్బాల్ తదితరులు ఉన్నారు.

### తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్మరించుకోవాలి : బస్వరాజ్


పెద్దేముల్‌లో విమోచన దినోత్సవ వేడుకలలో పాల్గొన్న దృశ్యం

**పెద్దేముల్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వీరుల త్యాగాలను ప్రతిఒక్కరు స్మరించుకోవాలని విశ్వహిందు పరిషత్ జిల్లా ఉపాధ్యాక్షులు బస్వరాజ్ అన్నారు. నైజాం విముక్తి తెలంగాణ స్వాతంత్ర్య అమృతోత్సవాల సంబురాల సందర్భంగా పెద్దేముల్ మండల కేంద్రంలో ఉత్సవ సమితి అధ్వర్యంలోఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానందా విగ్రహం వద్ద ఉపాధ్యాయులు మోహన్‌రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బస్వరాజ్ మాట్లాడుతూ దేశానికి ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే, రజాకార్ల పాలన నుంచి తెలంగాణకు విముక్తి లభించిన రోజు సెప్టెంబరు 17 అని అన్నారు. దేశానికి స్వాతంత్యం వచ్చాక కూడా నిజాం జాతీయ జెండాను ఎగురనిచ్చేవాడు కాదని అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించకపోవడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాన ప్రజల వీరత్వం, సర్దార్ వల్లబాయ్ పటేల్ ధీరత్వంతో 1948 సెప్టెంబరు 17న నిజాం నిరంకుశ పాలన అంతమైతెలంగాణ ప్రజలకు విమోచన కలిగి స్వతంత్రం సిద్దించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు విద్యాసాగర్, నల్ల నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ ఖండ్ బౌద్దిక్ ప్రముఖ్ అశోక్, ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మౌనేశ్వర్‌చారీ, ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా అయిమాత వేడుకలు..పాల్గొన్న మంత్రి


చౌదరిగూడ మక్తాలో అయిమాత వేడుకల్లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ అనుబంధ గ్రామం మక్తాలో ఆదివారం అయిమాత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆలయంలో అయిమాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అయిమాత 609వ జయంతి వేడుకల్లో మంత్రితో పాటు ప్రజాప్రతనిధులు ర్యాలీలో పాల్గొని పూజలు చేయగా నిర్వహకులు శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, పోచారం మున్సిపల్ ఛైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, సర్పంచులు బైరు రమాదేవి, ఒరుగంటి వెంకటేశ్‌గౌడ్, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ బైరు రాములుగౌడ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఎన్.రమేశ్, ప్రధాన కార్యదర్శి పి.కొండల్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు మంగమ్మ, వార్డుసభ్యులు బైరు లక్ష్మణ్‌గౌడ్, నిర్వహకులు కాలురాంచౌదరి, ప్రభురాంచౌదరి పాల్గొన్నారు.

### విద్యార్థులచే మట్టి వినాయకుల తయారు..ఉచితంగా పంపిణీ

**శామీర్‌పేట, సెప్టెంబరు 17, ప్రభాతవార్త**
వినాయక చవితి పండుగను సోమవారం ప్రజలు జరుపుకుంటున్నారు. వినాయక ఉత్సవాలు విగ్రహాలను మండపాల వద్ద ఏర్పాటు చేసి పూజలు ప్రారంభించనున్నారు. మట్టి వినాయకులు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతాయని, మట్టి వినాయక విగ్రహాలను నెలకొల్పి పూజలు నిర్వహించాలని తూంకుంట విజ్ఞాన్ భారతి హైస్కూల్ విద్యార్థులు మట్టి వినాయకులను సిద్దం చేశారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని ఆ స్కూల్ కరస్పాండెంట్,ప్రైవేట్ పాఠశాలల మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు జి.హన్మంత్‌రెడ్డి, ప్రిన్సిపల్ జంగారెడ్డి, ఉపాధ్యాయులు సంగీతల ప్రోత్సాహంతో విద్యార్థులు సుమారు 500వరకు మట్టి వినాయకులు (ప్రతిమలు) తయారు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు,గ్రామ ప్రజలకు ఉచితంగ పంపిణీ చేశారు.తూంకుంట మున్సిపల్ కమిషనర్ జైతురామ్‌నాయక్, జి.హన్మంతరెడ్డి, ప్రిన్సిపల్ జంగారెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ఖాళీలను భర్తీ చేయుటకు దరఖాస్తుకు ఆహ్వానం

**మొయినాబాద్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదువుకోనుటకు మిగిలన సీట్లను భర్తి చేయుటకు ఎస్సి విద్యార్దులకు చక్కటి అవకాశం కల్పించింది, రంగారెడ్డి, వికారాబాద్, జిల్లాలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలుర మరియు, బాలికల పాఠశాలల్ల 5,6,7,8,9,వ తరగతుల్లో స్వల్పంగా మిగిలి ఉన్న ఖాలీలను భర్తిచేయడానికి, తేది, 23, 9, 2023 రాడెచ షేక్‌పేట్‌లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు, ఉమ్మడి రంగారెడ్డి, జిల్లా గురుకులాల సమన్వయ అధికారి డా.శారద ఓ ప్రకటనలో తెలిపారు, వారు మాట్లాడుతూ ఖాలీలను నింపడానికి ఎస్సి అభ్యర్దులకు ప్రాధాన్యత ఇవ్వబడునని, 2023, 2024 వ సంవత్సరానికి వి.టి.జి.సి.ఈ.టి. సెట్‌లును రాసి, వివిధ కారణాల వలన కౌన్సిలింగ్‌కు హాజరుకాని ఎస్సి విద్యా ర్దులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు, వారు వారి యొక్క హాల్‌టికెట్, ర్యాంక్ కార్డులను వెంట తీసుకోని రావాలిని తెలిపారు, అడ్మీషన్ సమయంలో ఎస్సి దివ్యాంగులకు మరియు అనాధలకు, సెమి ఆర్ఫన్‌లకు ప్రాధన్యత కల్పిస్తు నిర్వహిస్తున్నామన్నారు, కావున స్పాట్ కౌన్సిలింగ్‌కు హజరయే విధ్యార్థులు, వారి యొక్క ధృవికరణ పత్రాలతో హజరు కావాలన్నారు,

### హైదరాబాద్ తరలిన బీజేపి నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 17,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీజేపి నాయకులు ఆదివారం తరలి వెల్లారు. సికింద్రాబాద్ ఫెరెడ్‌గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న బహిరంగ సభకు తరలి వెల్లినట్లు బీజేపి మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యాలో తరలివెల్లినట్లు ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు యాదయ్య, బీమయ్య, రాజు. హారీష్, నర్సింహులు తదితరులు ఉన్నారు.

### జయభేరి సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 17,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల నుంచి ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జయభేరి సభకు తరలివెల్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యాలో తరలి వెల్లినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములు, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, భాస్కర్, యాదయ్య, కృష్ణయ్య, పాండు, జంగయ్య, చంద్రయ్య, బీమయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

### చౌదరిగూడలో తెలంగాణ విమోచన దినోత్సవం

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 17,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ విమోచన దినాన్ని బీజెపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజెపి మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య, నాయకులు సురేష్, హారీష్, నర్సింహులు, బీమయ్య, రాజు, రాములు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

### పోరాట యోధులను స్ఫూర్తిగా తీసుకోవాలి

**-బిజెపి చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి**


చేవెళ్లలో జాతీయ జెండాను ఆవిష్కరించిన చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి

**చేవెళ్ళ, సెప్టెంబరు 17, ప్రభాతవార్త**
పోరాట యోధులను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని బిజెపి చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంను పురస్కరించుకుని ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలో బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు బండారి చంద్రశేఖర్‌రెడ్డి అర్వర్యంలో జాతీయ జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవంను అధికారికంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఉపాధ్యక్షుడు శర్వలింగం, బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు గుడిపల్లి మధుసూదన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చేగూరి ప్రవీణ్, అభిలాష్‌బాబు, క్రిష్ణామోహన్,చాకలి శ్రీనివాస్, జయసింహ, జక్కా మల్లారెడ్డి, రఘు, అత్తెల్లి జగదీశ్వర్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, సాయి, వెంకట్, రమేష్, రాములు తదితరులు పాల్గోన్నారు.

### విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు


తుక్కుగూడ సభకు తరలి వెళుతున్న కాంగ్రెస్ శ్రేణులు

**కడ్తాల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** హైదరాబాద్ నగర శివారులో తుక్కుగూడలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభకు కడ్తాల్ మండల కేంద్రం నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. కడ్తాల్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ప్రత్యేక వాహనాల్లో బహిరంగ సభకు తరలివెళ్లారు. సభకు తరలివెళ్లిన వారిలో పిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి బిక్యానాయక్, ఆమన్‌గల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మండల అధ్యక్షుడు బిచ్యానాయక్, కిసాన్‌సెల్ అధ్యక్షుడు బాల్‌రాజు, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేష్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్ బాబా, చేగూరి వెంకటేష్, లక్ష్మయ్య, హీరాసింగ్, మల్లే మల్లేష్‌గౌడ్, టౌన్ అధ్యక్షుడు రామచంద్రనాయక్, రాజేందర్‌గౌడ్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

### మట్టి వినాయకులను పంపిణీ చేసిన శ్రీవర్ధన్‌రెడ్డి

**షాద్‌నగర్, సెప్టెంబర్ 17, (ప్రభాతవార్త) :** మట్టి వినాయకులను పూజజించుకుందాం... పర్యావరణాన్ని సంరక్షించుకుందాం అంటూ బీజేపీ సీనియర్ నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి ఆదివారం వివేకానంద డిగ్రీ కళాశాల వద్ద వివేకానంద విద్యా సంస్థల ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో అత్యంత ఉత్సాహంతో భక్తితో జరుపుకునే ప్రధాన పండుగలలో గణేష్ చతుర్ధి ఒకటని, అలాంటి ఉత్సవాలను ప్రజలందు సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఏ కార్యం మొదలు పెట్టిన మొదట వినాయకుడినే పూజిస్తామని, అన్ని విఘ్నాలు తొలిగి శుభాలు జరగాలని కోరుకుంటామని ఆయన అన్నారు. వినాయక చవితి సందర్భంగా అందరికి మట్టి వినాయకులను అంద జేయడం చాలా సంతోషంగా ఉందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల నిర్వాహకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.


రణభేరి సభకు తరలుతున్న కాంగ్రెస్ నాయకులు

## రణభేరి సభకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**చౌటకూరు, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ రణభేరి సభకు చౌటకూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు వరకల రమేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. రణభేరికి తరలివెళ్లిన వారిలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు రామాగౌడ్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు కైసర్, గ్రామ ప్రధాన కార్యదర్శి ఆగమయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్, గ్రామ ఉపాధ్యక్షులు ఆబేద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షరీఫ్, బిసి సెల్ అధ్యక్షులు కృష్ణ, మండల నాయకులు జైపాల్‌రెడ్డి, రాములు, గోపాల్, నారాయణ, ప్రభుగౌడ్, రత్నయ్య, రవి, కాశయ్య, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

**కంగ్టి మండలం నుంచి...**


తుక్కుగూడ సభకు తరలివెళుతున్న కాంగ్రెస్ నాయకులు

**కంగ్టి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని తుక్కుగూడలో ఆదివారం నిర్వహించే కాంగ్రెస్ భారీసభకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, టిపిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ వాహనాల్లో కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు.

## వినాయకుడి సన్నిధిలో శ్రావణ మాసం ముగింపు పూజలు


వరసిద్ధి వినాయక ఆలయంలో సామూహికంగా పూజలు చేస్తున్న భక్తులు

**న్యాల్‌కల్, సెప్టెంబరు 17,ప్రభాతవార్త:** మండలంలోని హద్నూర్ గ్రామ శివారులోని స్వయంభువు శ్రీవరసిద్ధి వినాయక ఆలయంలో ఆదివారం శ్రావణ మాసం ముగింపు పూజలను భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో సామూహికంగా అభిషేకం, అర్చన పూజలు నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ ఆలయం నుంచి భక్తులు బైక్ ర్యాలీతో విఘ్నేశ్వరుడిని స్మరిస్తూ ఆలయానికి చేరుకుని లంబోదరుడికి ఆభరణాలను అలంకరించి పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు (అన్నదానం) ఏర్పాటు చేశారు.

## మట్టి గణపతులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే


మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** వినాయక చవితి పర్వదినం రోజున మట్టివినాయకులను ప్రతిష్టించుకుని పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఆదివారం రామచంద్రాపురం, భారతీనగర్ డివిజన్ పరిధిలోనివారికి మట్టి వినాయకుల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు మట్టి ఏకదంతులనే ప్రతిష్టించుకోవాలన్నారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మట్టి లంబోదరుడి విగ్రహాలను పంపిణి చేయడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధూఆదర్శ్‌రెడ్డి, బూరుగడ్డం పుష్పనగేష్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బిఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేష్, డివిజన్ల అధ్యక్షులు గోవింద్, పృథ్వీరాజ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్ పాల్గొన్నారు.

## 19న తడ్కల్ నూతన మండలం ప్రారంభం

**-హాజరవుతున్న ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**కంగ్టి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** మండలంలోని తడ్కల్ గ్రామాన్ని నూతన రెవెన్యూ మండలంగా ప్రభుత్వం ప్రకటించింది. నూతన మండలాన్ని ఈనెల 19న రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నూతన మండల ప్రారంభోత్సవానికి జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతున్నట్లు, కార్యక్రమం విజయవంతానికి నియోజకవర్గంలోని బిఆర్ఎస్‌నాయకులు, ప్రజాప్రతి నిధులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సూచించారు.

## 20న డప్పూర్‌లో గురుదివ్య దర్శనం

**మనూర్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** మండలంలోని డప్పూర్ గ్రామంలో ఈ నెల 20వ తారీఖున గురుదివ్య దర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. 20వ తేదీన గ్రామానికి మొగులఖోడ జడగ మఠం పీఠాధిపతులు పరమపూజ్య షడక్షరి శివయోగి డాక్టర్ మురుఘ రాజేంద్రమహాస్వాములు చేరుకుంటున్నట్లు పేర్కొన్నారు. స్వామి వారి దర్శనం గ్రామస్థులందరూ చేసుకునేందుకు గురుదివ్య దర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**పుల్కల్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పుల్కల్‌లో విశ్వకర్మ జయంతి వేడుకలను జగద్గురు విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని విశ్వకర్మ జండాను ఆవిష్కరించి గాయత్రి సమేత విశ్వకర్మ భగవానుని చిత్ర పటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పుల్కల్ గ్రామ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు వడ్ల మల్లేశం చారి, ఉపాధ్యక్షులు నర్సింలు చారి, మండల అధ్యక్షులు నాగప్ప చారి, సంఘం జిల్లా యూత్ కార్యదర్శి ఔసలి లక్ష్మణ చారి, పుల్కల్ ఎంపిటిసి సభ్యులు జౌసలి శ్రీనివాస చారి, సంఘం బాధ్యులు వడ్ల విష్ణు చారి, జగదీశ్వర్ చారి, రాజేశ్వర్ చారి, పరిపూర్ణాచారి, పూర్ణ చందు చారి తదితరులు పాల్గొన్నారు.


పుల్కల్‌లో విశ్వకర్మ జయంతిని జరుపుకుంటున్న దృశ్యం


కొల్చారం నుంచి విజయభేరి సభకు తరలి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు


పెద్దశంకరంపేట నుంచి...


తుక్కుగూడ సభకు తరలి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు


వెల్దుర్తి నుంచి తరలివెళుతున్న కాంగ్రెస్ నాయకులు

# విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**కొల్చారం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులగారి మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తుక్కుగూడలో నిర్వహిస్తున్న విజయభేరి సభకు ఆదివారం కొల్చారం మండలం నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. కొల్చారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు టపాసులు కాల్చి విజయభేరి సభకు తరలి వెళ్తున్న వాహనాలను మల్లేశంగౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దాదాపు 50 బస్సుల్లో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్ధన్, పట్లోరి అనిల్ కుమార్, ప్రధానకార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, పైతర సర్పంచి సంతోష ఎల్లేశం, సంగాయిపేట మాజీ సర్పంచి బద్య నాయక్, బీసీ సెల్ మండల నాయకులు ఆగంగౌడ్, రంగంపేట పీఏసీఎస్ డైరెక్టర్ ప్రవీణ్‌రెడ్డి, సీనియర్ నాయకులు మాందాపూర్ జనార్ధన్‌రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్ అక్రమ్, మండల కోశాధికారి చందపురం మధుసూదన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మమమ్మద్ సమీర్, అశోక్, ఆయుబ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**పెద్దశంకరంపేట మండలం నుంచి...**

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని తుక్కుగూడలో నిర్వహిస్తున్న విజయభేరి సభకు ఆదివారం పెద్దశంకరంపేట మండలం నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. పెద్దశంకరంపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సురేష్ షెట్కార్ జాతీయ జెండా ఎగురవేసి సభకు తరలి వెళ్లారు. పీసీసీ ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సైతం అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూన్, ఓబీసీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జనార్ధన్, జిల్లా నాయకులు రాజేందర్‌గౌడ్, జైహింద్‌రెడ్డి, దానంపల్లి నారాగౌడ్, ఆత్మ మాజీ చైర్మన్ సంగమేశ్వర్, గంగారెడ్డి, జహంగీర్, భానుగౌడ్, ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్లారు.

**మెదక్ నుండి భారీ జన సమీకరణ**

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్17 ప్రభాతవార్త:** తుక్కుగూడ బహిరంగ సభకు మెదక్ నుండి ఆదివారం భారీగా జనం కదిలారు. పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివెళ్లారు. మెదక్ నియోజకవర్గం నుండి జనాన్ని తరలించే బాధ్యత అంతా మ్యాడం బాలకృష్ణ తన భుజాలపై వేసుకున్నారు. అన్ని మండలాల్లో బస్సులు, కార్లు ఏర్పాటు చేశారు. భారీ ఎత్తున కార్యకర్తలను బహిరంగ సభ కోసం జనం తరలారు. కార్యక్రమంలో మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**వెల్దుర్తి మండలం నుంచి...**

**వెల్దుర్తి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని తుక్కుగూడలో జరుగుతున్న కాంగ్రెస్ విజయభేరి బహిరంగ షభకు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి బస్సులు, వివిధ వాహనాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మహేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. విజయభేరి సభకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేలు వస్తుండటంతో మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రజలను సభకు తరలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## దయారా గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

**అమీన్‌పూర్, సెప్టెంబర్17 ప్రభాతవార్త:** చిన్న మండలాలు, గ్రామ పంచాయతీల ఏర్పాటు ద్వారా పరిపాలన వికేంద్రీకరణ జరగడంతో పాటు శరవేగంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మండల పరిధిలోని దయారా గ్రామంలో 85 లక్షల రూపాయలు నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఎమ్మెల్యే జీఎంఆర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన దయారా గ్రామ పంచాయితీ పరిధిలో గత ఐదు సంవత్సరాల కాలంలో 13 కోట్ల 75 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధిపనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి లక్ష్యంగా, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామనఇ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంతాలు నేడు అభివృద్ధికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని తెలిపారు. దయారా గ్రామ పరిధిలోని 2 కోట్ల 50 లక్షల రూపాయలతో కళ్యాణ మండపాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. నూతన గ్రామ పంచాయితీ ఆవరణలో సొంత నిధులతో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటుచేస్తానని హామీ ఇచ్చారు. వీటితోపాటు నూతన దేవాలయాలు, మసీదుల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. ఎన్నికల సమయం ఆసన్నమైన వేల కొత్త బిచనచగాళ్లు ఓట్ల కోసం గ్రామాలకు వస్తారని, ప్రజలు వారి మాయమాటలకు మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. అనునిత్యం అభివృద్ధి కోసం పరితపించే సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ దేవా నందం, గ్రామ సర్పంచి బాస్కర్‌గౌడ్, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, ఆయా గ్రామాల సర్పంచులు పాండు యాదవ్, కృష్ణ, సీనియర్ నాయకులు రాజు, పంచాయతీరాజ్ డీఈ సురేష్, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పల్గొన్నారు.

## తుక్కుగూడ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** హైద్రాబాద్‌లోని తుక్కుగూడలో ఆదివారం నిర్వహించిన విజయభేరి సభకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మండల పార్టీ అధ్యక్షులు మాణిక్‌రావు పాటిల్, సర్పంచ్ అనిత గుండేరావు పాటిల్‌ల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల నాయకులు పార్టీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో తరలివెళ్లారు. సభకు వెళ్లిన వారిలో ఎంపిటిసి సభ్యులు పండరి నాథ్‌రావు పాటిల్, సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, అనిల్ పాటిల్, విఠల్‌రావు, అశోక్ తదితరులు ఉన్నారు.

**కొండాపూర్ నుంచి...**

**కొండాపూర్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని తుక్కుగూడలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయభేరి సభకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై ప్రభు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న 50వాహనాల్లో 3వందల మంది వరకు పార్టీ శ్రేణులు తరలివెళ్లినట్లు ప్రభు పేర్కొన్నారు.


తుక్కుగూడ సభకు పయనమైన కాంగ్రెస్ శ్రేణులు


క్యాంప్ కార్యాలయంలో జండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం

**-జాతీయ జండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాణిక్‌రావు**

**జహీరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ రాచరిక పాలన నుంచి విముక్తి అయి నేటితో 76 సంవత్సరాలు పూర్తయిందన్నారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మోహియోద్దీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, సర్పంచ్ ఫోరం మొగుడంపల్లి మండల అధ్యక్షులు బంగారు సురేష్, పట్టణ ప్రధానకార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్‌లు రాములు నేత, జాంగీర్, మోతిరాం, అబ్దుల్లా, మహమ్మద్‌యుసుఫ్, జాగృతి అధ్యక్షురాలు అనుషమ్మ, పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల, వార్డు అధ్యక్షులు జాకీర్, నాయకులు ఇజ్రాయిల్ బాబి, డాక్టర్ చంద్రశేఖర్, వెంకట్, అక్రమ్, గోరే మియా సికిందర్, మహ్మద్ అలీ, శివప్ప, అక్తర్, ప్రేమరాజ్, అక్బర్, ఫరూఖ్, నాగేర్ గౌరి తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మను దర్శించుకున్న జయశ్రీరెడ్డి

**మనూర్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలో నల్లపోచమ్మ ఆలయాన్ని ఆదివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి ధర్మపత్ని మహారెడ్డి జయశ్రీరెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న జయశ్రీరెడ్డిని ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా జయశ్రీరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

## 9వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేయరాదని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని సమతాస్థల్ వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారంతో 9వ రోజుకు చేరుకుంది. ఆదివారం దీక్షను గంగేరి శ్రీనివాస్ మాదిగ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ 18వ తారీఖు నుంచి ఆరంభం అయ్యే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో బిల్లు పెట్టకుంటే తమ సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. ప్రతిపక్షాలు మౌనం వీడి ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి వర్గీకరణ బిల్లు పెట్టేలా వత్తిడి తేవాలని సూచించారు. కార్యక్రమంలో జై భారత్ ఎస్సి పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాశపాగ ఇమ్మయ్య, తెలంగాణ సోషల్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్, ఎమ్మార్పీయస్ నాయకులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పంపిణీ చేసిన వీరశైవ సభ్యులు

**సదాశివపేట, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం పట్టణంలో వీరశైవ లింగాయత్ సభ్యులు మట్టి గణపతులను పంపిణి చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ప్రతిష్టించుకుని నవరాత్రులు జరుపుకోవాలని లింగాయత్ కమిటి బాధ్యులు సూచించారు. కార్యక్రమంలో జిల్లా కమిటి గౌరవ అధ్యక్షులు శివచంద్ర కుమార్ పాటిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్పపల్లి నర్సింలు, ప్రధాన కార్యదర్శి అమ్మిశెట్టి జయప్రకాశ్, ఉపాధ్యక్షులు అగురు శివరాజ్, సుభాష్ సేట్, పట్టణ ప్రధాన కార్యదర్శి గందిగా రాజు, జిల్లా నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విజయభేరి సభకు పుట్ట నర్సింగ్‌రావు


పుట్ట నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**గుమ్మడిదల, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** తుక్కుగూడలో రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయభేరి భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సోనియాగాంధీ విచ్చేస్తున్న సందర్భంగా గుమ్మడిదల మండల కేంద్రము నుండి మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరిన వెలినారు. కార్యక్రమంలో పడమటి మహేష్‌రెడ్డి, పోచుగారి మోహన్‌రెడ్డి, మదేటి బాల్రాజు, మల్లేష్, పడమటి చంద్రారెడినడ, కిరణ్ కుమార్‌రెడ్డి, మలేశ్, వీరాస్వామి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ అధ్యక్షులు కెఎస్‌జి యువసేన సభ్యులు మలేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

**అల్లాదుర్గం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని వీరభద్ర దేవాలయం సత్రంలో ఆదివారం విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు పాపయ్యచారి ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లాదుర్గం మండలంలోని ఆయా గ్రామాల విశ్వకర్మలు వివిధ సంఘాల నాయకులు ముందుగా జెండాను ఆవిష్కరించి అనంతరం ఆయన చిత్రపటానికి పూజలు చేసి అన్నదానం నిర్వహించారు.కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు కుమార్, బ్రహ్మయ్య, మలప్ప, యాదప్ప, దుర్గేష్, నారాయణ, దొండప్ప, గోపాల్, సంగన్న, చంద్రయ్య, శేఖర్, నర్సింలు, మహిళలు పాల్గొన్నారు.

**గుమ్మడిదలలో...**

**గుమ్మడిదల, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** మండలంలోని గుమ్మడిదల, నల్లవల్లి, కానుకుంట, బొంతపల్లి తదితర గ్రామాలలో విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఆయన విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులతోకలిసి స్వామివారిని దర్శించుకున్నారు అమీన్పూర్ కార్పొరేటర్ బిజెపి ప్రతినిధి ఎడ్ల రమేష్‌తో పాటు పలువురు భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు, కార్యక్రమంలో జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, సర్పంచ్ నర్సిహ్మారెడ్డి, పార్టీ అధ్యక్షుడు హుసేన్, మాజీ సర్పంచ్ ఇందుల సురేందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నరేందర్, విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కమ్మరి సత్యనారాయణ చారి, ప్రధాన కార్యదర్శి కాసోజి రవీందర్, కోశాధికారి కమ్మరి మల్లేష్‌చారి, రాళ్లమడుగు ఆంజనేయచారి, లక్ష్మన్‌చారి, రామచంద్రచారి, దామోదర్‌చారి, అశోక్‌చారి, శివకోటయ్యచారి, విగ్నేశ్వర్‌చారి, నరసింహచారి, సిహెచ్ రమేష్‌చారి, సంఘం సభ్యులు విశ్వకర్మలు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**పటాన్‌చెరులో...**

**పటాన్‌చెరు, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జేపీ కాలనీలోగల శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం ప్రతినిధులు శ్రీధర్‌చారి, దయానంద్‌చారి, చంద్రశేఖర్‌చారి, రాజు, ధనరాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**సదాశివపేటలో...**

**సదాశివపేట, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** విశ్వకర్మ జయంతి వేడుకలను ఆదివారం పట్టణంలోని బ్రహ్మంగారి ఆలయంలో స్వర్ణ కారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. జయంతి వేడుకులకు ముఖ్య అతిథిగా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ కౌన్సిలర్ విశ్వనాథం, స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌చారి, కోశాధికారి బాల్‌రాజ్, ఉపాధ్యక్షులు నాగభూషణం, నాయకులు అశోక్, రామచంద్రయ్య, మనోహర్ పాల్గొన్నారు.

**న్యూ ఎంఐజి కాలనీలో...**

**రామచంద్రాపురం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని న్యూ ఎంఐజి కాలనీలో ఆదివారం విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. జయంతి ఉత్సవాలకు బహుజన రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విశ్వకర్మ చేసినసేవలను ఈ సందర్భంగా నీలం మధు కొనియాడారు. కార్యక్రమంలో రవిచారి, నారాయణ చారరి, కృష్ణమ్మ చారి, మధు పంతులు, గోవర్ధన్ చారి, అశ్విని, నరసింహచారి, మధు చారి, శివచారి, శ్రీనివాస్ చారి, బ్రహ్మచారి, విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, ఎన్ఎంఆర్ యువసేన బాధ్యులు పాల్గొన్నారు.

**కొల్చారంలో...**

**కొల్చారం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఆదివారం కొల్చారంలోని కాళికాదేవి ఆలయంలో విశ్వకర్మల జెండాను మండల అధ్యక్షులు మాయబ్రహ్మ ప్రభాకర్ చారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి విశ్వజ్ఞ పాండు రంగాచారి, గ్రామ అధ్యక్షులు మనుబ్రహ్మ శ్రీను చారి, మాయబ్రహ్మ శ్రీనివాస్‌చారి, మనుబ్రహ్మ దశరథంచారి, మాయబ్రహ్మ వీరస్వామిచారి, మాయబ్రహ్మ నరసింహులు చారి, శివకుమార్ చారి, కరుణాకర్ చారి, ఎల్లయ్య చారి, ఈశ్వర్ చారి, కావేశ్వర్ చారి తదితరులు పాల్గొన్నారు.

**వెల్దుర్తిలో...**

**వెల్దుర్తి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆదివారం విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవాలను విశ్వకర్మలు ఘనంగా నిర్వహించుకున్నారు. విశ్వకర్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమని విశ్వకర్మ నాయకులు మల్లేశం చారి, శ్రావణ్ చారిలు అన్నారు. ఈ సందర్భంగా విరాట్ విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవచారి పాల్గొన్నారు.


గుమ్మడిదలలో జరిగిన విశ్వకర్మ జయంతిలో ఎమ్మెల్యే


సదాశివపేటలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే


అల్లాదుర్గంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాల దృశ్యం


వెల్దుర్తిలో విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం


కొల్చారంలో విశ్వకర్మల కుల జెండాను ఆవిష్కరిస్తున్న ప్రభాకర్ చారి